

ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 22 నవంబర్ 2025
పేజీలు : 10






# బీసీలకు 42 % రిజర్వేషన్లు అమలు చేయాలి

- గౌడ జాతికి చేనేత కార్మిక జాతికి 50 సంవత్సరాలకు ఇస్తున్నారు
- తెలుగు జాతికి 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలి
- చెరువులు కుంటలు వాగులు రిజర్వాయర్లు కృష్ణానదిలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- చేప పిల్లలను ఎగుమతి కేంద్రాలను నెలకొల్పాలి
- చేపలు వేటలో మరణిస్తే 50 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి
- వచ్చే స్థానిక ఎన్నికల్లో తెలుగు జాతికి అన్ని పార్టీల నుండి అవకాశాలు కల్పించాలి

మిగతా 3లో



మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు పక్కా గూడు

### మోసం చేసిన డబుల్ బెడ్రూం పథకానికి ప్రజా ప్రభుత్వమే ప్రత్యామ్నాయం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

పేదల స్వంత ఇంటి కలను నిజం చేస్తోందే ఇందిరమ్మ ఇండ్ల పథకమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పోతన్ పల్లి, కోటకదిర గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు.




మిగతా 2లో

## మన ఓటు మన భవిష్యత్తు..

- 420హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



## మన ఓటు మన భవిష్యత్తు..

**రేవల్లి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):** రెవెల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం బిఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాగపూర్ గ్రామములో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, సాగునీళ్ళు, కరెంట్ లేక 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల కోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.%జ%ఈ సమావేశములో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ జెడ్పిటిసి భీమన్న, మాజీ ఎంపిపి సేనాపతి, మాజీ వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి, శివ రామి రెడ్డి, ఖాజా, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు పక్కా గూడు

**మహబూబ్ నగర్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసిందని, పలువురు అర్హులకు ఇళ్లు అందకపోయేలా వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుక పెట్టుకు న్నారని విమర్శించారు. "కానీ ఏ గ్రామానికైనా వెళ్లినా నేటికీ కనిపించే ఇళ్లు ఇందిరా గాంధీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే. పేదలకు నిజమైన ఆశ్రయం అందించింది కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని అన్నారు."పేదల ప్రతి కుటుంబానికి పక్కా గూడు మా ప్రభుత్వ హామీ"స్వంత ఇల్లు లేని ప్రతి అర్హ పేద కుటుంబానికి పక్కా గూడు నిర్మించడమే ప్రజా ప్రభుత్వ దీక్ష అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదల కల నేడు నెరవేరుతోందని తెలిపారు.

**పోతన్ పల్లిని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక**

పోతన్ పల్లి గ్రామంలో మొత్తం 118 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా, అందులో 78 ఇండ్లు పూర్తికి చేరుకున్నాయని తెలిపారు.అర్హుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ పథకం లక్ష్యం గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవం కల్పించడం అని అన్నారు. కార్యక్రమానికి ముందుగా పోతన్ పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, బెజ్జుగం రాఘవేంద్ర, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, ఖాజా, శేఖర్ రెడ్డి, మైబు, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, స్థానిక అధికారులు, లబ్ధిదారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈద్గా ప్రాంత అభివృద్ధికి శంకుస్థాపన 1.50 కోట్లతో ర్యాంప్ విస్తరణ పనులు ప్రారంభం



**మహబూబ్ నగర్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**మహబూబ్ నగర్ పట్టణంలోని ఈద్గా ర్యాంప్ విస్తరణ మరియు అనుబంధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పెండింగ్‌లో ఉన్న పనులు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఈద్గా ప్రాంతాభివృద్ధి ముందుకు సాగలేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మహబూబ్ నగర్ మైనార్టీ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.45 కోట్ల నిధులు కేటాయించడం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఆ నిధులలో భాగంగా మొదటి ప్రాధాన్యతగా రూ.1.50 కోట్లతో ఈద్గా ప్రాంత పనులను ప్రారంభించామని తెలిపారు. రిటైనింగ్ వాల్‌తో శాశ్వత పరిష్కారం వర్షాకాలంలో వరద నీరు ఈద్గా మైదానంలోకి ప్రవేశించి కలిగే ఇబ్బందులను పరిష్కరించడానికి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి వచ్చే పండుగల నాటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.

**మైనార్టీ సోదరుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది**

పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో ఎలాంటి వివక్ష లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు కలిసి పనిచేస్తే మహబూబ్ నగర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలపగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సాదుల్లా, అవేజ్, అజ్మత్, ప్రవీణ్ కుమార్, రియాజ్, పులిజాల రవికిరణ్, ఫైసల్, ముస్తాక్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**మహబూబ్ నగర్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మత్స్యకారుల సంక్షేమం, భద్రత మరియు స్థిర ఆదాయం కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా నగరంలోని కొత్త చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రం, చెరువులు, జలాశయాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం విస్తృత పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. చేప పిల్లల పంపిణీ, బీమా సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆధునిక మత్స్య పరిశ్రమ అభివృద్ధి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. "మత్స్యకారుల కష్టానికి తగిన గౌరవం, రక్షణ, ఆదాయం అందించడం మా సంకల్పం" అని అన్నారు.

**సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరాలి**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా మత్స్యకారులకే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు ఈ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు.

**విద్యలో మహబూబ్ నగర్ భారీ పురోగతి**

మత్స్యకారుల పిల్లలు చదువులో ముందంజలో ఉండాలని కోరుతూ "మన పిల్లలు ఉన్నత చదువుల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మహబూబ్ నగర్‌లోనే ఐఐఐటి, ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల, ఎటిసి సెంటర్ వంటి విద్యాసంస్థలను తీసుకువచ్చాం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పిల్లలు కనీసం 10 – 15 సంవత్సరాలు చదువుపై పూర్తి దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కొత్త చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెజ్జుగం రాఘవేందర్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్, నాయకులు మైత్రి యాదయ్య, నర్సింహులు, ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, దోమ పరమేష్, శ్రీనివాస్, తుప్పలి ఆంజనేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తర్నికల్ గ్రామానికి వ్యవసాయ శాఖ ఏఈఓను నియమించండి

### మండల వ్యవసాయ అధికారికి తర్నికల్ రైతుల వినతి

**కల్వకుర్తి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):**కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తర్నికల్ గ్రామానికి వ్యవసాయ శాఖ ఏఈఓను నియమించాలని కోరుతూ శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ సురేష్ కుమార్ తర్నికల్ గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెల రోజుల నుండి తర్నికల్ గ్రామంలో ఏఈఓ లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు.కల్వకుర్తి మండల వ్యవసాయ అధికారి తక్షణమే స్పందించి తర్నికల్ గ్రామానికి వీలైనంత త్వరగా ఏఈఓను నియమించాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్ల సురేష్ గౌడ్,రైతులు గుండ్యానాయక్,సోమ్లా నాయక్,తొంట వెంకటయ్య, గొడుగు బాలస్వామి,చాగొండ రాములు,గోపి,వడ్డే యాదయ్య,వడ్డే అంజి, మల్లయ్య పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి




**కొల్లాపూర్ నవంబర్ 21 ప్రజా జ్యోతి**

తెలుగులో సాంప్రదాయ మృత్యకారుల సంఘం కొల్లాపూర్ కేంద్రం గా 2017 నుండి ప్రతి సంవత్సరము నవంబరు 21న ప్రపంచం ముత్యకాల దినోత్సవం మొదట 500 మందితో నిర్వహించిన సభ నుండి పదివేల మందితో బహిరంగ సభను నిర్వహించే స్థాయికి వచ్చింది కొల్లాపూర్ తాలూకాలో గ్రామ గ్రామాన తెలుగులో జండాలను ఆవిష్కరణ చేసుకొని ఐక్యత రాజకీయ చైతన్యం విద్యా వైద్య ఉద్యోగ పరంగా అవగాహన ముఖ్యకారణ హక్కుల సాధన కోసం తెలుగులో పోరాడుతూ చేస్తున్న తెలుగు జాతి బిసిబి ఏ సాధన లక్ష్యంగా ప్రతి తెలుగు జాతి గుండెను తాకే విధంగా ఆలోచించాలి తెలుగుజాతి ప్రపంచం దినోత్సవానికి ఈరోజు శుక్రవారం పట్టణ కేంద్రంలో రాజావారి బంగ్లా దగ్గర ప్రపంచ మృత్యకారుల దినోత్సవం బహిరంగ సభ ఏర్పాటు.

**ముదిరాజ్ డాక్టర్ పగడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.**

ఆధునిక కాలంలో ప్రతి రంగానికి ప్రపంచవ్యాప్తంగా అసోసియేషన్ ఉన్నాయి అట్లాగే వరల్డ్ ఫోరం ఆఫ్ స్టోరేజ్ అండ్ ఫిష్ వర్క్ 1997లో 18 దేశాల నుండి ఢిల్లీలో సమావేశమై నవంబర్ 21వ తేదీన వరల్డ్ ఫారం ఆఫ్ ఫిషర్ పీపుల్స్ అనే సంస్థ స్థాపించారు.కొల్లాపూర్ ప్రాంతంలో మృత్య కారుల సంపదను ప్రభుత్వ అధికార యంత్రాంగం చర్యలు మృత్యకారుల వృత్తి తెలుగుజాతి వాళ్లు వాగులు చెరువులు, రిజర్వాయులు నదులు అన్ని నీటి ఓనర్ లో మృత్య సంపదను పెంచుతూ ప్రాణాలను పణంగా పెట్టి సమాజానికి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందిస్తున్నారు. వందల సంవత్సరాల నుండి చేపల వేటను ప్రధాన వృత్తిగా కొనసాగిస్తున్న తెలుగులో ఉన్న ఈ జాతికి విద్యా ఉద్యోగ సామాజిక రాజకీయ వెనుకబడి ఉన్నది అని మాట్లాడారు. ప్రధానంగా రిజర్వేషన్ పరంగా ఈ జాతికి అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి సభా వేదికపై గుర్తు చేశారు తెలుగులో బేస్తవారిది ఒక వృత్తి ఒకే రకమైన ఆచారాలను కలిగి దాదాపు ఓకేకులంగా జీవిస్తూ ఉంటారు కొన్ని చోట్ల తెలుగు బేస్త తెలుగు అని కూడా అంటారు నిజం కాలంలో హైకోర్టు జడ్జిగా ఆ తర్వాత డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్ ఇన్స్ట్రక్టర్గా సేవలందించిన సయ్య ద్ సిరాజుల్ ఆసన్ నిజాం రాజ్యానికి కులాల గురించి వివరించి రాసిన ది క్యాస్ట్ అండ్ డ్రైవర్స్ నిజాం ఎందులో తెలుగులోను వివిధ ప్రదేశాలలో వివిధ పేర్లతో పిలిచి వీరు ప్రధాన చేపల వేట మరియు అడవి ఉత్పత్తులను సేకరించి అమ్ముకునే వారని స్పష్టంగా తెలుగుజాతికి కనబడుతున్నదని మాట్లాడారు.

**మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.**

తెలుగుజాతి వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఇవ్వడంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన అనంతరామన్ కమిషన్ ముదిరాజు మూత్రం తెలుగులో అని పిలువబడే ఈ కమ్యూనిటీ తెలుగులో పెద్ద దిక్కు వ్యవస్థ. తెలుగులో గ్రామాలలో చేపలు పట్టడం చెరువులకు కాలువలలో వలలో పనులు చేస్తున్నారని పేర్కొన్నారు కానీ చేపలు పట్టే ఒకే వృత్తి ఉన్న బెస్త లను బీసీ-ఏలో చేర్చి అదే వృత్తిని నిర్వహిస్తున్న తెలుగులను మాత్రం వృత్తులు లేని జాబితా అయిన బీసీబిడీలో చేర్చింది. చేపల వృత్తిని ప్రధానంగా తీసుకుంటే బీసీ-ఏలో చేర్చాలి ఈ రెండింటిలో చేర్చకుండా బీసీ- డీలో చేర్చడం వలన ఈ జాతికి 1972 నుండి రిజర్వేషన్లకు దూరమైనట్టు వివరించారు చివరకు చదువుకో దూరం అయింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ విభాగం తేదీ 221 1994లో విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 98 ప్రకారం తెలుగులో చేపలు పట్టే కులంగా గుర్తించి అనంతరామస్ కమిషన్ వీటిని పరిగణలోకి తీసుకోకుండా ఈ జాతికి ద్రోహం చేసిందని మంత్రి జూపల్లి మాట్లాడారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగన జరిపించి తెలుగులో నువ్వు గుర్తించి 42 శాతం రిజర్వేషన్ ప్రకారంగా బీసీలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని వివరించారు.

**మృత్య శాఖ మంత్రి వాటిక శ్రీహరి మాట్లాడుతూ.**

తెలుగు జాతిలో మాత్రాశి మూర్తి రాజ్ కొలీ నాయక్ బంట్ తెగ ద్రావిడ సంతతికి చెందిన ఒక పెద్ద సాగు వేట మరియు శ్రమ తెగ తెలంగాణ అంతట ఈ తెగకు చెందిన సభ్యులను తెలుగు జాతి వారిగా పిలుస్తారు అనే వాస్తవం ముత్రాశి లలో ఎక్కువ మంది భూమిలేని దినసరి కార్మికులు వారు మృత్తికారులు మరియు కూలి వ్యాపారులు మరియు అడివి ఉత్పత్తిని అమ్మేవారు అని తెలుగులో వివిధ ప్రదేశాలలో వివిధ పేర్లతో పిలుస్తారు. తెలుగుజాతి మృత్తికారుల ప్రపంచ దినోత్సవం ఇంత పెద్ద ఎత్తున కొల్లాపూర్ లో జరుగుతుందని ఊహించలేదని మాట్లాడిన మంత్రి వాటిక శ్రీహరి ఇక్కడ స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు తెలుగు జాతికి ఉన్న సమస్యల పైన స్పందించి వాటిని నా దృష్టికి తీసుకువస్తే నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూస్తానని సభా వేదికపై మాట్లాడారు. రాయలసీమ ప్రాంత వాసులతో తెలంగాణ ప్రాంత వాసులతో పోలీసు బలగాలతో మాట్లాడి సముద్రంలో అలివి వలలు వేయకుండా తగు చర్యలు తీసుకుంటానని సభ వేదికపై మాట్లాడారు అదేవిధంగా కోట్లాది చేప పిల్లలను సముద్రంలో వదిలి తెలుగు జాతికి జీవన ఉపాధి ఆధారంగా ఉంటుందని చేప పిల్లలను సముద్రంలో వదిలితే వాటిని మరసటి రోజున అలివి యజమానులు చిన్న చేపలను ఎదుగుదల లేకుండా చంపేస్తున్నందుకు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాట్లాడారు.



**ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.**

తెలుగుజాతికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం నవంబరు 21న ప్రపంచవ్యాప్తంగా జరుపబడుతోంది. మత్స్యకారులకు గుర్తింపును అందించడంకోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవం నిర్వహిస్తాయి.1998లో నిర్వహించిన ప్రపంచ మత్స్య సదస్సులో పాల్గొన్న అన్ని దేశాల ప్రతినిధుల సమక్షంలో ప్రతి సంవత్సం నవంబరు 21ని ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆ సదస్సు వేదికగా అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ పిలుపునిచ్చాడు. దాంతో ప్రపంచ దేశాలన్నీ ఆమోదించి, నవంబరు 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.

**ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.**

తెలుగుజాతికి 1972 నుండి రిజర్వేషన్లకు దూరమైనందుకు చివరకు చదువుకు కూడా తెలుగు జాతి వారసులు దూరమయ్యారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ విభాగము తేదీ 22. 1. 1994 విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 98 ప్రకారం తెలుగు జాతికి చేపలు పట్టే కులంగా గుర్తించింది అనంతరామస్ కమిషన్ వీటిని పరిగణంలోకి తీసుకొని కూడా తెలుగుజాతికి ద్రోహం చేసిందని కూడా మాట్లాడారు.తెలుగు జాతికి ఇక్కడ ఉన్న సమస్యల పైన పార్లమెంటులో చర్చించి తెలుగు జాతికి రావలసిన హక్కులపై మాట్లాడి మీ యొక్క న్యాయమైన డిమాండ్లను త్వరలోనే పరిష్కారం చేస్తానని ఎంపీ మల్లురవి మాట్లాడారు.

భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని.సుధాకర్ రావు మాట్లాడుతూ.

ప్రపంచవ్యాప్తంగా మనుషులకు పోషక ఆహారాన్ని సమకూర్చున్న వాటిలో నృత్య సంపద ప్రాధాన్యమైనటువంటిది తెలంగాణలో ముత్యకార వృత్తి ప్రధానంగా కలిగి ఉన్నటువంటి వారు తెలుగుజాతి వాళ్లు వాగులు చెరువులు, రిజర్వాయర్వులు నదులు అన్ని నీటి వనరులలో మృత్య సంపదలను పెంచుతూ ప్రాణాలను ప్రాణంగా పెట్టి సమాజానికి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందిస్తున్న తెలుగుజాతి ఇక్కడ అన్ని వసతులతో కూడి ఉన్న కేంద్ర ప్రభుత్వము వేల కోట్లు మృత్యకారులకు కేటాయించింది రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో గ్రామాలలో తెలుగు జాతి వాళ్లు రాజ్యాధికారంగా వెలుగులోకి వచ్చి తమకు ఉన్న సమస్యల కొరకు రాజ్యాధికారంగా గల మెత్తె విధంగా ఎదగాలని సభా వేదికపై నుండి మాట్లాడారు.

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు మాట్లాడుతూ.**

వందల సంవత్సరాలుగా తెలుగుజాతిని అణగదొక్కుతున్న వ్యవస్థలో మనము కూడా గలమై ముందుకు రావాలి మనకు ఉన్న సమస్యలను సొసైటీ వ్యవస్థకు తెలియపరచడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పనిచేసి తెలుగుజాతిని కీర్తి ప్రతిష్టలను ప్రపంచస్థాయికి వెలుగుపరచాలి. ఇక్కడ అన్ని వనరులు ఉన్నాయి చాపలు ఉత్పత్తి చేయడానికి దిగుమతులు ఎగుమతులు చేయడానికి కాంట్రాక్టర్లుగా రిజర్వేషన్ తరంగా తెలుగుజాతి వారికి కల్పించాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అన్ని సమస్యల పైన పార్లమెంటులో మన తెలుగువారి తరుపున గలము ఎత్తి సమస్యలు పరిష్కరించే విధంగా మాట్లాడుతానని సభా వేదికపై నుండి మాట్లాడారు. కార్యక్రమంలో కోడేరు మాజీ వైస్ ఎంపీపీ ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి బయ్య వెంకటస్వామి జిల్లా నాయకులు సైదులు తాలూకా నాయకులు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు తెలుగుజాతి సంఘాల అధ్యక్షులు గ్రామాల అధ్యక్షులు తాలూకాలో అధ్యక్షులు డివిజన్లో అధ్యక్షులు కార్యదర్శులు జిల్లా నాయకత్వాలు తాలూకా కమిటీ సంఘం నాయకులు జలక మద్దిలేటి పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ చిన్న భీమ రాయుడు మృతి

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన గద్వాల ఎమ్మెల్యే**

**గద్వాల నవంబర్ 21(ప్రజ జ్యోతి ప్రతినిధి):**గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలోని జాంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామ మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు సంఘటన స్థలంలో మృతి చెందారు.కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు వ్యక్తిగత పనుల మీద గద్వాలకు వచ్చి తిరుగుప్రయాణంలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న క్రమంలో ధరూర్ మండలం జాంపల్లి గ్రామం వద్ద వెనుక నుంచి బొలెరో వాహనం ఢీకొనడంతో సంఘటన స్థలంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,గద్వాల సీఐ టి.శ్రీను,సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గద్వాల ఆసుపత్రి వద్ద చిన్న భీమరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢశానుభూతి తెలియజేశారు. కుటుంబీకులు అధైర్యపడొద్దని, అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే వెంట జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది



గండీడ్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) సాలార్ నగర్ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర అల్లుకున్న పిచ్చి మొక్కల వల్ల విద్యుత్ అంతరాయం కలిగి వ్యవసాయా నికి సక్రమంగా విద్యుత్ సరఫరా గాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు విద్యుత్ సిబ్బంది పిచ్చి మొక్కలు తొలగించి విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## గుంతల రోడ్డు ప్రయాణం సాగేది ఎలా

**(ప్రజా జ్యోతి)** కృష్ణ మండలం పరిధిలోని టైరోడ్డు నుండి మురహరి దొడ్డి గ్రామానికీ వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మాదిరిగా కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్షం కురిసినప్పుడు అలాగే రాత్రి వేళలో అవస్థలు పడాల్సి వస్తుందని వాహనదారులు, పాదాచారులు పేర్కొటున్నారు. బీటీ రోడ్లు వేయాలని గతంలో అనేక సార్లు ప్రజలు ప్రతినిధులు, అధికారల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

గండీడ్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) సోలార్ షాపును ప్రారంభించిన బిజెపి రాష్ట్ర ఓబిసి మోక్ష ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ రూఫ్ టాప్ సోలార్ఉపయోగించాలని ఇందులో చాలా ప్రయోజనాలు పొందచ్చని ప్రభుత్వం రూఫ్ లైన్ సోలార్సిస్టం పై సబ్సిడీ విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చు ఉత్పత్తి చేయబడిన అదనపు విద్యుత్ను ను గ్రిడ్ కు తిరిగి అమ్ముకోవచ్చు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ స్కీమ్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ప్రజలందరికీ సోలార్ పైన అవగాహన కల్పించి సబ్సిడీ పొందేలా సహకరిస్తానని దీనిపై ఎలాంటి అనుమానాలు ఉన్న నన్ను సంప్రదించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో గణపురం



వెంకటయ్య గండీడ్ మండలం అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి రాజు ఉపాధ్యక్షుడు భద్రేశ్వర్ బీజేవైఎం అధ్యక్షుడు రవీందర్ కృష్ణయ్య సంగమేశ్ శివ ఉమా మహేష్ బిజెపి కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

**రోడ్డు నియమాలు పాటించాలి**

**-జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



**నాగర్ కర్నూల్ : నవంబర్ 21ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా వాహనదారులకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పలు సలహాలు, సూచనలు చేశారు.జిల్లాలో శీతాకాలం తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం రాత్రి వేళల్లో పొగ మంచు పేరుకుపోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ద్విచక్ర వాహన దారులు స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ ను ధరించాలని,హై బీమ్ వాడకుండా లోబీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలని,వేగాన్ని తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరాన్ని పాటించాలని,రిఫ్లెక్టివ్ జాకెట్లు స్టిక్కర్లు వాడాలని, సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్తపడాలని,రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, మలుపు తిరిగే ముందు ఇండికేటర్ ఇవ్వాలని, రాత్రి తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సమయాల్లో మంచు తీవ్రత ఎక్కువ ఉంటుందని. గ్లౌజ్ తప్పనిసరిగా ధరించాలని, చేతులు చల్లబడితే వాహనాల నియంత్రణ తగ్గుతుందని అన్నారు. అదేవిదంగా ఫోర్ వీలర్ డ్రైవర్లు ఫాగ్ లాంప్స్ లేదా లోభీం లైట్లు మాత్రమే వాడాలని,వేగం తగ్గించి నెమ్మదిగా నడపాలని, ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే మూడు,నాలుగు రెట్లు ఎక్కువ దూరం ఉండాలని,డిఫాగర్ ను ఉపయోగించి విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ ను నివారించాలని,హజార్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలని,పొగ మంచు లేదా కరువు ప్రాంతాల్లో ఓవర్టేక్ చేయరాదని,లైన్ మార్కింగ్ లు మరియు రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ వాహనం నడపాలని,వైపర్స్,లైట్లు,బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని,సడన్ బ్రేకులు లేదా మలుపుల వద్ద వేగాన్ని నివారించాలన్నారు. ముందుగానే ప్రయాణం ప్రారంభించకుండా తొందర పడవద్దని, హెడ్లైట్లు శుభ్రంగా ఉంచుకొని,రోడ్డు సూచనలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, విజిబులిటీ చాలా తక్కువగా ఉంటే సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండాలన్నారు. శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ గారు సలహాలు సూచనలు చేసారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్.**

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ మండల పరిధిలోని కొర్లకుంట గోపాల్ దీన్నే కల్వరాల వల్లభాపురం సంగినేనిపల్లి సంపత్ రావు పల్లి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖరీఫ్ 2025 వరి కొనుగోలు కేంద్రాన్ని మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐకెపి అధికారులు, గ్రామ మహిళా సంఘం సభ్యులు ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యాలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఐకెపి మరియు పిఎసిఎస్ కేంద్రాలలో తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను పొందడానికి ప్రభుత్వం ఇచ్చిన వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే తాము కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని వారు సలహా ఇచ్చారు. అదేవిధంగా ఇతర ప్రైవేట్ వ్యక్తులకు, దళారులకు అమ్మడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు పొందకపోవడమే కాకుండా, దళారుల చేతులలో మోసపోవడం జరుగుతుందని రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మద్దిలేటి ఏపీఎం నాగరాజు సీసీ, విజయ్ ఏ ఈ ఓ, రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి, గ్రామ మహిళా సంఘం సభ్యులు వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోధుల బీరయ్య యాదవ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి బాల్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్,రఘునాథ్ రెడ్డి చక్ర వెంకటేష్ కల్వరాల రాజయ్య గోపాల్ నాయక్ రామానందరావు నరసింహా నాయక్ తెలుగు నరసింహా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కొల్లాపూర్ జరిగిన మత్స్య దినోత్సవ సభకు కొప్పునూర్ గంగపుత్ర సంఘం భారీగా తరలివెళ్లిన సభ్యులు

**చిన్నంబావి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)** ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లాపూర్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామం నుంచి గంగపుత్ర సంఘం సభ్యులు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు మధు మాట్లాడుతూ, "కొల్లాపూర్ లో జరుగుతున్న మత్స్యకార బహిరంగ సభకు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నేతలు ఐక్య భావంతో హాజరవుతున్నారు. ముదిరాజు వర్గానికి చెందిన వారిని బీసీ–డీ నుండి బీసీ–ఏ వర్గానికి మార్చడం మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. సభలో కొల్లాపూర్, చిన్నంబావి ప్రాంతీయ పెద్దలు తమను స్టేజీపైకి ఆహ్వానించినందుకు కొప్పునూర్ గ్రామం గంగపుత్ర సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు తెలుగు మధు తోపాటు ఉపాధ్యక్షులు వెంకటయ్య, పోలమోని మధు, పరమేష్, శ్రీనివాసులు, నారాయణ, బుల్లెట్ శివ, రాముడు, శివకుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఖోఖో కోచింగ్ క్యాంపును సద్వినియోగంచేసుకోవాలి



**నాగర్ కర్నూల్ : నవంబర్ 21** ప్రజా జ్యోతి ఖో ఖో కోచింగ్ క్యాంపును విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ ఎస్.ఐ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44వ, జూనియర్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బాల బాలికల ఖో ఖో కోచింగ్ క్యాంపును ఎస్ఐ గోవర్ధన్ ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో పాల్గొంటు క్రమశిక్షణ పాటించి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థులు కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయి లో రాణించి జిల్లాకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెవాలన్నారు. ఈ క్యాంప్ ద్వారా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిజామోద్దీన్, జిల్లా ఖోఖో ఇన్చార్జి ఎస్.నిరంజన్ యాదవ్, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శి పాండు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు మొగులాల్, కృష్ణ, రవికుమార్, రమేష్, జట్టి లక్ష్మి, రామన్ గౌడ్, తులసి, రాఘవులు గౌడ్, అరుణ, భాస్కర్, సామ రమేష్ పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మహిళల కోసం కోటి చీరల పంపిణీ

**- మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు**

**- స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఉక్కు మహిళా, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళలకు సారే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పెద్దమందడి మండలంలో ప్రారంభించగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 మండలాలు ఉండగా మొదటగా తన స్వంత మండలం పెద్దమందడి లో ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు 89 వేల పైచిలుకు చీరలు వచ్చాయని, మున్సిపాలిటీలకు మరో 40 వేల చీరలు వస్తాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం, వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల సమస్యలపై చర్చించుకోడానికి రూ. 5 కోట్ల వ్యయంతో జిల్లా మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి, గ్రామానికి రోడ్లు, సీసీ రోడ్లు వేయించడమే కాకుండా అన్ని విధాలైన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి ఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు మహిళా సంఘం సభ్యులు చాలా చక్కగా బాధ్యతతో తిరిగి చెల్లిస్తారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయి ఇళ్లు కట్టుకోడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి మహిళా సంఘం ద్వారా బ్యాంకు రుణం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 105 మంది మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోడానికి రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే సంఘం సభ్యులు ఇప్పించాలని సూచించారు . మహిళా సంఘాలకు పెబ్బేరులో పెట్రోల్ బంక్, మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు

**జగత్ పల్లి గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం**

పెద్దమందడి మండలం, జగత్ పల్లి గ్రామ పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శాసన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

**రాజానగరం టు పెద్దమందడి రెండు వరసల రోడ్డు పనులకు భూమి పూజ**

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా రాజనగరం నుండి పెద్దమందడి వరకు రూ. 40 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన రెండు వరుసల రోడ్డు కు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేశారు. రోడ్డు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి సాధ్యమైనంత త్వరగా రోడ్డు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, తహసిల్దార్ పాండు ఎంపీడీవో పరిణత, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టన్న, వెంకటస్వామి, ఐ. సత్యా రెడ్డి, రఘు ప్రసాద్, ఎ పి.యం సక్రూ నాయక్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గండీడ్ నవంబర్21(ప్రజా జ్యోతి)** అంచన్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఏపీఎం రజిత, మండల వ్యవసాయ అధికారి రాధమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం పండించిన రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ను అదనంగా ప్రభుత్వము అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,చెన్నారెడ్డి,నర్సింహా రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి హుండీ లెక్కింపు



**మల్దకల్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ,దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.21,82,936 లు ఆదాయం లభించినట్లు వారు తెలిపారు. గత ఏడాది రూ.18,41,990లు రాగా, ఈసారి రూ 3,46,946 ఆదాయం లభించినట్లు వారు తెలిపారు.అలాగే చింతల ముని రంగస్వామి దేవాలయం ఆదాయం రూ.34,630 రాగా గత ఏడాది రూ .14 ,760లు,ఈసారి రూ.19,875లు ఆదాయం లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ వి సేవా సంఘం నుండి 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం వారికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈఓ సత్య చంద్రారెడ్డితీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరావు,రంగనాథ్, సీతారాంరెడ్డి,వాల్మీకి పూజారులు,భక్తులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల మహిళల భద్రత కోసం బస్టాండ్‌లో ప్రత్యక్ష పరిశీలన

### లిప్రయాణికులుగా కలిసిన జిల్లా ఎస్పీ దరావత్ జానకి
### బాలికలతో భద్రతపై సమీక్షలి
### హెల్ప్‌లైన్ నంబర్ల పంపిణీ, షీ టీమ్ పోస్టర్ల విడుదల




**మహబూబ్ నగర్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
"ప్రజా భద్రత – పోలీసు బాధ్యత" కార్యక్రమం కొనసాగుతున్న సందర్భంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ లో సాధారణ మహిళలా నడుచుకుంటూ ప్రత్యక్ష పరిశీలనలు నిర్వహించింది.

స్కూల్, కళాశాలలు ముగిసే సమయానికి బస్టాండ్‌లో ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే కారణంగా వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అనే దానిని నేరుగా తెలుసుకునేందుకు సాధారణ ప్రయాణికురాలిలా వారి మధ్యలో వెళ్లి మాట్లాడింది. బస్టాండ్‌లో వేచి ఉన్న బాలికలతో, మహిళలతో వ్యక్తిగతంగా మాట్లాడి, ఎవరి నుండైనా వేధింపులు, అసౌకర్యాలు, అనుమానాస్పద ప్రవర్తన వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించింది.

"బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. బస్టాండ్, పబ్లిక్ ప్రదేశాలలో చిన్న అసౌకర్యం కూడా పెద్ద సమస్యలా మారవచ్చు. ఎవరి వల్లైనా మీకు అసురక్షితంగా అనిపించినా, వెంటనే టోల్ 100 నెంబర్ లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కి కాల్ చేయండి. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నము. మీలో ధైర్యం ఉండాలి, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే ఆధారం. భయం పెట్టేవాళ్లే భయపడాలి. మీ భద్రత కోసం ప్రతి బస్, బస్టాండ్, రోడ్, పబ్లిక్ ఏరియాలో పోలీసు పర్యవేక్షణ కొనసాగుతుంది." "పిల్లలు, ముఖ్యంగా బాలికలు చెయ్యాల్సింది ఒక్కటే – నిశ్శబ్దంగా భరించడం కాదు. ఎవరు అసౌకర్యంగా ప్రవర్తించినా వెంటనే తెలపాలి. మీరు ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. మిగతా వాటిని పోలీసులు చూసుకుంటారు. షీ టీమ్ ప్రత్యేకంగా మీ కోసం పనిచేస్తోంది."

తదుపరి బస్టాండ్ ప్రాంగణంలో బాలికలు, మహిళలను ఉద్దేశించి భద్రతపై అవగాహన సందేశం ఇచ్చింది. మహిళల భద్రతలో సమాజం భాగస్వామ్యాన్ని పెంచుకోవాలంటే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

కార్యక్రమంలో షీ టీమ్ పోస్టర్లను బాలికల చేతుల మీదుగా విడుదల చేయించడం జరిగింది. ప్రజల్లో మహిళల భద్రతపై అవగాహన పెంచేందుకు పోలీసులు ఇలాంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో విమెన్ పి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, షీ టీం, మరియు సురక్ష కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి



**కల్వకుర్తి నవంబర్ 21(ప్రజా జ్యోతి):** అగ్ని ప్రమాదాల పట్ల ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కల్వకుర్తి అగ్నిమాపక కేంద్రం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జర్పుల శివరాం ఆధ్వర్యంలో కల్వకుర్తి అగ్నిమాపక కేంద్రం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,సిబ్బందితో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తతపై ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్,ఐసీయు,వార్డుల్లో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు,షార్ట్ సర్క్యూట్ సంభవించినప్పుడు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలనే దానిపై సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.






## వనపర్తి జిల్లా ప్రజాజ్యోతి ఆధ్వర్యంలో విలేకరుల ఆత్మీయ సమావేశానికి సీఈవో

**చిన్నంబావి మండల నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**
వనపర్తి జిల్లా ప్రజాజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల ఆత్మీయ సమావేశం స్థానిక కార్యాలయంలో శుక్రవారం విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఈవో శ్రీనివాస్ రెడ్డి విలేకరులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక మీడియా ప్రజల సమస్యలను నిష్పాక్షికంగా, నిజాయితీగా ప్రజలకు చేరవేయడం అత్యంత అవసరమని అన్నారు. సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైందని, బాధ్యతతో కూడిన జర్నలిజం మాత్రమే ప్రజలు నమ్మే మార్గమని హితవు పలికారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రజాజ్యోతి మండలాల జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి కి జర్నలిస్టులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఆత్మీయ సమావేశం విజయవంతంగా ముగిసింది.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలో కొట్టం అలివెల ఆకస్మికంగా శుక్రవారం మృతి చెందింది. అయితే గత పది రోజుల క్రితం ఈమె భర్త కొట్టం మౌలాలి చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని మృతి చెందిన సంఘటన తెలిసిందే. భర్త మృతి తట్టుకోలేక అప్పటినుంచి భార్య అనారోగ్యానికి గురై మృతువాత పడింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ సుబ్రహ్మణ్యం చారి రాజబాబు చారి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముంత మల్లయ్య యాదవ్ జొల్లు నారాయణ పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపిక



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని విద్యార్థులు వీపనగండ్ల విద్యార్థులు%శీ% ఇంగ్లీష్ మీడియం నుండి పి గౌతమ్ చక్రి వై చందు మరియు భవాని ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు అదేవిధంగా ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ బొల్లారం విద్యార్థులు నక్షత్ర మరియు ఇందు అదేవిధంగా తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ సంగినేనిపల్లి విద్యార్థులు గోపాలకృష్ణ వంశీ మరియు కార్తీక్ ఎంపికయ్యారు ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ గోవర్ధనగిరి విద్యార్థులు నిలిచారు అని జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ వైఖరి పెంపొందించుకోవాలి మూఢనమ్మకాలు దూరంగా ఉండాలి అని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కే నరసింహ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలను 102 వాహనం ద్వారా పిహెచ్సికి తీసుకురావాలి-డాక్టర్ రాధిక సూచన

### మగవారికి వ్యాసెక్టమి ఆపరేషన్లు ఈనెల 21 నుండి డిసెంబర్ 4 తారీఖు వరకు చేయబడును



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) నవంబర్ 21:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇటిక్యాలలో ఆల్ స్టాఫ్ కి డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో మీటింగ్ కార్యక్రమంలో మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు గర్భిణీ స్త్రీలను నమోదు చేయి కార్యక్రమంలో ను మరియు వారికి ఎ.ఎన్. సీ చేకప్ యూపిసీ, పి హెచ్ సి లోను మరియు గద్వాల జిల్లా ఆస్పత్రిలోనూ చెక్ చేయించాలని తెలిపారు. మరియు ప్రసవం తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు అందరూ గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రసవం కావాలని సూచించారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లరాదని సూచించారు అందరూ గర్భిణీ స్త్రీలను102 వాహనం ద్వారా పి.హెచ్.సి కి తీసుకురావాలని తెలిపారు మరియు శిశు మరణాలను తగ్గించాలని సూచించారు.క్యాన్సర్ పేషెంట్లను కూడా పీహెచ్సీకి తీసుకొని వారికి తగిన చికిత్సను అందించాలని సూచించారు మరియు 60 సంవత్సరాల పైబడిన వారికి పైబడిన వారికి ప్రతి గురువారం మన పి హెచ్ సి లో చికిత్స అందించాలని తెలిపారు మగవారికి వ్యాసెక్టమి ఆపరేషన్లు.ఈ నెల 21/11/2025 నుంచి 4/12 2025 ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ విధంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను100% క్షయ వ్యాధులను గుర్తించి హరికి చికిత్సను అందించాలని డాక్టర్ రాధిక తెలిపారు.

# అడ్డాకులలో అక్రమ మట్టి తరలింపు

### పాత వే బిల్లులతో మట్టి తరలింపు...

**అనుమతులు గుడిబండకు....**
**మట్టి తరలించింది ఎస్.ఎస్.వి కంపెనీకి...**
**పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు**





**అడ్డాకుల. నవంబర్ 21 (ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని మండల కేంద్రంలోని ఎస్.ఎస్.వి కంపెనీకి టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. శాఖాపూర్ శివారులోని 74 సర్వేనెంబర్ లో గుడిబండ గ్రామంలోని సోలార్ కంపెనీకి మట్టిని తరలించడానికి ఈనెల 14వ తేదీన మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారు. కాగా మండల కేంద్రంలోని ఎస్.ఎస్.వి కంపెనీకి ఒక పార్టీకి చెందిన నాయకుడు ఎలాంటి అనుమతులు లేకుండా శుక్రవారం సాయంత్రం నుండి టిప్పర్ ల ద్వారా మట్టిని తరలించారు. ఈ విషయం గురించి స్థానిక ఎమ్మార్వో, మైనింగ్ ఏ. డి కి సమాచారం అందించిన ఎలాంటి ఫలితం లేదు. మైనింగ్ శాఖ ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా గుడిబండ సోలార్ కంపెనీకి గతంలో తరలించిన పాత వే బిల్లులతో మట్టిని తరలించిన టిప్పర్ల పై కేసును నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మొదటిరోజు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ విజయవంతం



గండీడ్ నవంబర్21 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని 50 శాతం ప్రైమరీ స్కూల్ టీచర్స్ కు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. మీటింగ్లో భాగంగా స్థానిక ఎంఈఓ రుద్రారం జనార్ధన్ మాట్లాడుతూ ప్రాథమిక దశ విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు కచ్చితంగా రావాలని మరియు ఎఫ్.ఎల్.ఎన్ ఇంప్లిమెంటేషన్ చేయాలని మాట్లాడారు.పాఠశాలల వారిగా సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ ఫలితాల గురించి ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. అదేవిధంగా కంప్యూటర్ ఆధారిత బోధన గురించి వచ్చే ఫలితాల గురించి అమలు అవుతున్న పాఠశాల ఉపాధ్యాయుల నుండి మాట్లాడించడం జరిగింది.తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ గురించి కూడా చర్చించారు.కార్యక్రమంలో ఎంఈఓ రుద్రారం జనార్ధన్, సల్కర్ పేట్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విజయ లక్ష్మి, వెన్న చేడ్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రవి బాబు, ఆర్.పి సంజీవ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కిషన్ ఎల్.సేవియా, అంగడి అరుణదేవి,మంజుల, భారతి, పి.ఆర్.టి.యు టిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,
టి.పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సిపిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, టిజియుఎస్ మండల అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మిగతా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు అపర్ణ , వసంత పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

**కల్వకుర్తి నవంబర్ 21(ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని ముదిరాజ్ భవనంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను ముదిరాజులు జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనకబడిన ముదిరాజుల సంక్షేమ అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫిష్ రీస్ సొసైటీ కల్వకుర్తి అధ్యక్షుడు కుంభం భీమయ్య, ఉపాధ్యక్షుడు అనంత శేఖర్, ప్రధానకార్యదర్శి గుడి శ్రీనివాసులు,మాజీ అధ్యక్షుడు పుట్ట వెంకటయ్య, ముదిరాజ్ మహా సభ యువజన విభాగం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కుంభం చందు ముదిరాజ్, సభ్యులు పుట్ట తిరుపతయ్య, కుంభం సూరి, బండారి శ్రీనివాసులు, శ్రీధర్, యాదగిరి,గుంటి ప్రవీణ్, శ్రీను,గోపి, శ్రీకాంత్,వెంకటేష్, భాస్కర్,బాలు,సాయి,గణేష్,శివ,చింటు, పాల్గొన్నారు.

## ఇందిరానగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా..

**పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద కుమార్....**



**కల్వకుర్తి నవంబర్ 21(ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఇందిరానగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలకు నూతన విద్యుత్ తీగలను మంజూరు చేయించారు. ఇందిరానగర్ కాలనీవాసులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్బూల్,నాని యాదవ్,పుట్ట శేఖర్,కాలనీ యువకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ మంజూరు

**కొల్లాపూర్ నవంబరు 21 ప్రజా జ్యోతి** అమరగిరి ప్రాథమిక పాఠశాల స్కూల్ కి కాంపౌండ్ వాళ్ళు కావాలని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రమేష్ ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. వారితోపాటు టీచర్ ఉషెన్ మేడం వేణుగోపాల్ నరసింహ గ్రామ యువకుడు భరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### ప్రతి మత్స్య సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలి

### డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్



**కల్వకుర్తి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** ప్రతి మత్స్య సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలని డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్ అన్నారు. నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవాలు సందర్భంగా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ముదిరాజులే మత్స్యకారులు ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మత్స్య సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలు బదులుగా నగదు బదిలీ చేయాలి. 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య సహకార సంఘం సభ్యునికి పెన్షన్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొండ్ల ఆంజనేయులు, కార్యదర్శి కావలి మల్లేష్, డైరెక్టర్ గారెల సత్యం,డైరెక్టర్ గొడుగు మల్లయ్య, గొడుగు కృష్ణ,అర్చన,అప్పిస పెంటయ్య, గొడుగు బాలస్వామి, కొండ్ల శ్రీనివాసులు,కొండ్ల జంగయ్య, కొండ్ల కృష్ణయ్య, గొడుగు రవికుమార్, కొండ్ల పాండు, కావలి సత్యనారాయణ. గారెల శ్రీకాంత్,గారెల రాజు, గొడుగు ఆదర్శ్, గారెల సంజీవ, కంపిల్ల పర్వతాలు, కంపిల్ల శ్రీను, ఆఫీస మల్లేష్,గొడుగు రాజు, గారెల అంజి, కావాలి భాను,హరీష్, గొడుగు శివమణి, తర్నికల్ గ్రామ సొసైటీ సభ్యులు ఉన్నారు.

## ఎల్లూరు అమరగిరి ప్రాథమిక పాఠశాలలను డీఈవో సందర్శించారు

**కొల్లాపూర్ నవంబర్ 21 ప్రజా జ్యోతి.** ఎల్లూరు అమరగిరి ప్రాథమిక పాఠశాలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యా అధికారి డీఈవో సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులు విద్యార్థులను ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ సమావేశములకు జడ్పీ పి హెచ్ ఎస్ హై స్కూల్.గాంధీ మెమోరియల్ స్కూల్లో టీచర్లను ఈ క్యాంప్ యొక్క ఉద్దేశం ఏమిటి,దీని యొక్క ఫలితాలు ఏమిటి ఈ కాంప్లెక్స్ మీటింగ్ ద్వారా ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా అని అక్కడికి వచ్చిన టీచర్లను అడిగారు. దానికి ఉపాధ్యాయులందరూ సమాధానములు ఇవ్వడం జరిగినది. అలాగే ఆ పాఠశాల యొక్క పదవ తరగతి క్లాస్ కి వెళ్లి బోర్డుపై లెక్క వేసి దానిని విద్యార్థులను చేయమని చేయించడం జరిగినది. విద్యార్థులను ఉద్దేశించి మీరు చక్కగా చదువుకొని మంచి ప్రయోజకులై గొప్ప ఉద్యోగాలు చేయాలని సూచించనైనది. ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ఇంటర్ రాక్ట్ కావడము జరిగినది.



ఉపాధ్యాయులను పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం అయినది. ఐదవ తరగతిని అబ్జర్వ్ చేసి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో కొల్లాపూర్ ఎంఈఓ ఇమ్మానుయేలు శోభారాణి తదితర ఆ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరతగతిన పూర్తి చేయాలి

### కుర్మిద్ద గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్

**కల్వకుర్తి నవంబర్ 21(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరతగతిన పూర్తి చేయాలని కుర్మిద్ద గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ సూచించారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన తిరుపతమ్మ మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన



లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణాలను చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్,మల్లయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.